PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 155 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 02 జూన్ 2025

## ఒకేసారి మూడు నెలల రేషన్ షురూ




## జిహెచ్ఎంసిలో మాన్సూన్ ఎమర్జెన్సీ




# నేటి నుంచి రాజీవ్ యువ వికాసం

### - జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు




**హైదరాబాద్,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో భాగంగా జూన్ 2 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు. పెట్టుబడి సాయం లేక వెనుకబడిన లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువకులకు అండగా నిలిచేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారం భించనున్నారు. ఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు సోమవారం నుంచి రుణ మంజూరు పత్రాలు జారీచేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేసింది. ఈ ప్రక్రియను జూన్ 9వరకు కొనసాగించ నుంది. అలాగే జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో వారికి నైపుణ్యాలు మెరు గుపరచడానికి ట్రైనింగ్ కూడా ఇవ్వ నున్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివరాలు 2లో

# ముస్లిం ఓటు బ్యాంక్‌లపైనే ఆమె 'మమత'

### - బెంగాల్ బిజెపి భేటీలో అమిత్ షా



**కోల్‌కతా,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** మమత బెనర్జీ యధావిధిగా మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు ఆపరేషన్ సిందూర్‌ను అదే పనిగా వ్యతిరేకిస్తున్నారని హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. దేశ భద్రత విషయం అయిన సిందూర్‌పై కూడా మమత తన వైఖరిని చాటుకుని దిగజారారని వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన ఇక్కడ బిజెపి నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర బిజెపి ఏర్పాటు చేసిన ఈ సభలో వారికి కర్తవ్య బోధ చేశారు. మమత ఎప్పుడూ ముస్లిం ఓటు బ్యాంక్‌ల కోసం పాటుపడుతుంది. ఇందుకు ఎంతకైనా తెగిస్తుంది. ముర్షిదాబాద్‌లో ఇటీవలి ఘర్షణలు పూర్తిగా ఇక్కడి టిఎంసి రాష్ట్ర ప్రభుత్వ ప్రేరణతో సాగినవే అని ఆరోపించారు. వచ్చే ఏడాది ఇక్కడ జరిగే అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి పూర్తి స్థాయిలో సమాయత్తం కావల్సి ఉంది. టిఎంసి ప్రభుత్వం అధికారంలోకి రాకుండా చూడాల్సి ఉంది. ఇందుకు పార్టీ వర్గాలు పూర్తి స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లా ల్సి ఉంటుందని చెప్పారు. రెండు రోజుల క్రితమే ప్రధాని మోడీ బెంగాల్‌లో పర్యటించి వెళ్లారు. మమత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇక్కడ ఎన్నికల్లో ఆపరేషన్ బెంగాల్ వంటిది జరగాల్సిందే అని వ్యాఖ్యానించి వెళ్లారు. ఆపరేషన్ సిందూర్‌పై మమతకు , కేంద్రానికి మధ్య తీవ్రస్థాయి వివాదం సాగుతోంది. మోడీ ప్రభుత్వం రాజకీయ లబ్ధికే ఈ ఆపరేషన్‌కు దిగిందని, వాస్తవాలు కప్పిపుచ్చిందని మమత బెనర్జీ ఆరోపిస్తూ వచ్చారు.



## హైదరాబాద్ అంటే నాకు చాలా ఇష్టం: ఓపల్ సుచాత

**హైదరాబాద్,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్ అంటే తనకు చాలా ఇష్టమని మిస్ వరల్డ్ విజేత ఓపల్ సుచాత అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..మిస్ వరల్డ్ కావాలన్నది తన కల అని చెప్పింది. "ఇన్నాళ్లకు నా కల నెరవేరింది. తెలంగాణ ఆతిథ్యం బాగుంది. ఇక్కడ చౌమహల్లా ప్యాలెస్, పిల్లలమర్రి చాలా బాగున్నాయి. ఓపల్ ఫర్ హర్ ప్రాజెక్టు కోసం మరింత కృషి చేస్తా" అని వివరాలు 2లో

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు..



**హైదరాబాద్,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను అభివృద్ధి చేసుకున్నాం. అనతి కాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకొన్నాం. తెలంగాణ మరింత ప్రగతిని సాధించాలి. సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలి. ప్రజల జీవన విధానం గుణాత్మకంగా సాగే దిశగా ప్రభుత్వం పాలన ఉండాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నా మని, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకున్నామని కేసీఆర్ తెలిపారు. సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకు న్నామని కేసీఆర్ వివరించారు. వివరాలు 2లో

## విజయవంతంగా ముగిసిన కెటిఆర్ యుకె పర్యటన

- బిఆర్ఎస్ హయాంలోని తెలంగాణ సక్సెస్ స్టోరీని
- ఇంగ్లాండ్ గడ్డపై అద్భుతంగా వివరించిన కెటిఆర్
- లండన్ నుంచి అమెరికా డల్లాస్‌కి పయనం
- డల్లాస్‌లో కెటిఆర్‌కు ఘన స్వాగతం పలికిన ఎన్ఆర్ఐలు



**హైదరాబాద్,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు యుకె పర్యటన విజయవంతంగా ముగిసింది. ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణ విజయ గాథను కెటిఆర్ అద్భుతంగా వినిపించారు. అధికారం కంటే పుట్టిన గడ్డ మీదనే తనకు మమకారం ఉంటుందని ఈ పర్యటనలో సమున్నతంగా చాటారు. ఈ నెల 27న యుకెలో అడుగుపెట్టిన కెటిఆర్‌కు స్వాగతం పలకడానికి తెలంగాణ ఎన్.ఆర్.ఐలు భారీగా తరలివచ్చారు. కెటిఆర్ మాస్కులు ధరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గుండె సంబంధిత ఆపరేషన్ తరువాత కోలుకుంటున్న వివరాలు 2లో

## టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా మల్లు రవి బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్,1(పిసిడబ్ల్యూ న్యూస్):** టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి బాధ్యతలు స్వీకరించారు. ఈరోజు (ఆదివారం) సాయంత్రం గాంధీభవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పూర్వ చైర్మన్ జి చిన్నారెడ్డి నుంచి ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీలు బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహ బూబ్‌నగర్), వంశీ కృష్ణ (అచ్చంపేట), వీర్లపల్లి శంకరయ్య (షాద్‌నగర్) , రాజేష్‌రెడ్డి ( నాగర్ కర్నూల్) మేఘారెడ్డి (వనపర్తి), కసిరెడ్డి నారా యణ రెడ్డి (కల్వకుర్తి ), శ్రీహరి ముదిరాజ్ (మక్తల్), మలరెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం) శుభాకాంక్షలు తెలియజేశారు.టీపీసీసీ క్రమ శిక్షణా కమిటీ చైర్మన్‌గా నియమితులైన తర్వాత తొలిసారి ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఎంపీ మల్లు రవికి శంషాబాద్ విమానా శ్రయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్‌లో టాప్‌లేని కారులో ఊరేగింపుగా గాంధీభవన్ చేరుకున్నారు. గాంధీభవన్ వద్ద కూడా కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. బాణసంచా కాల్చుతూ డప్పులు వాయిస్తూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.





## తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వానలు..!

**హైదరాబాద్,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. వివరాలు 2లో

## రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవం సీఎం రేవంత్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదకొండేళ్ళు పూర్తయి పన్నెండో సంవత్సరంలో అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిన బూనారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో.. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు.

## నేటి నుంచి రాజీవ్ యువ వికాసం

(మొదటి పేజీ తరువాయి)

రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకురాగా.. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా యువతి, యువకుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. 16.22 లక్షల మంది తమ వ్యాపార ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు సబ్సిడీతో కూడిన పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాదికి ఈ పథకం కింద 5 లక్షల మంది అర్హులను ప్రభుత్వం ఎంపిక చేయనుంది. దీని కోసం రూ.6వేల 2వందల 50 కోట్ల నిధుల ను కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో జూన్ 2న రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించింది. రూ.50 వేల వరకు వంద శాతం, రూ.లక్ష వరకు 90 శాతం, రూ.2 లక్షల వరకు 80 శాతం, రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ కింద రుణాలు మంజూరు చేయనున్నారు.

## హైదరాబాద్ అంటే నాకు చాలా ఇష్టం: ఓపల్ సుచాత

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ సుందరి ఓపల్ సుచాత పేర్కొన్నారు.కాగా, శనివారం హైదరాబాద్ లోని హైటెక్స్ లో జరిగిన 72వ మిస్ వరల్డ్ 2025 పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ ప్రపంచ సుందరి కిరీటాన్ని కైవసం చేసుకుంది. మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా చేతుల మీదుగా ఓపల్ సుచాత ధరించారు. ఈ పోటీల్లో 1వ రన్నర్ అప్‌గా ఇథియోపియా, 2వ రన్నర్ అప్ మిస్ పోలాండ్, 3వ రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు. మిస్ వరల్డ్ గా ఎంపికైన సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ అందజేస్తారు.

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు..

(మొదటి పేజీ తరువాయి)

అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని స్పష్టం చేశారు. తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

## తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వానలు..!

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నుంచి గురువారం వరకు పలు జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు ఈదురుగాలులు వీస్తాయని.. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. 6న కరీంనగర్, పెద్ద పల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు వీచే అవకాశాలున్నా యని వివరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## బిజెపి తప్ప తెలంగాణను ఏ పార్టీ కాపాడలేదు: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,1(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మరోసారి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. దేశాభివృద్ధిపై చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్‌కు కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి కేంద్రీకృతం జరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ జరుగుతోందన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి డబ్బులు తెలంగాణ నుంచే వెళ్తున్నాయని పేర్కొన్నారు. బిజెపి తప్ప తెలంగాణను ఏ పార్టీ కాపాడలేదని ధీమా వ్యక్తం చేశారు.

## రష్యా ఎయిర్‌బేస్‌పై ఉక్రెయిన్ దాడులు

### - 40 విమానాలు ధ్వంసం ..సైబీరియా హిట్

**కీవ్,1(పిసిడబ్ల్యూ న్యూస్):** రష్యాలోని సైబీరియా ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరంపై ఉక్రెయిన్ డ్రోన్లు ఆదివారం భీకర దాడికి దిగాయి. కనీసం 40 విమానాలు ధ్వంసం అయ్యా యి. అదును చూసుకుని , అత్యంత వ్యూహాత్మకంగా రష్యాపై ఉక్రెయిన్ ఎదురుదాడి జరిపింది. ఎయిర్‌బేస్‌పై మారుమూల ప్రాంతం నుంచి ఉక్రెయిన్ వైమానిక దాడి జరిపిందని ఇరుకుస్క్ ప్రాంత రష్యన్ గవర్నర్ నిర్ధారించారు. ఈ ప్రాంతంలోని శ్రిద్ని గ్రామం శివార్లలో సైనిక స్థావరం ఉంది.ఉక్రెయిన్‌కు చెందిన సెక్యూరిటీ సర్వీస్ (ఎస్‌బియు) ఈ భారీ స్థాయి సైనిక చర్యకు పాల్పడిందని, 40 కు పైగా యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. రష్యాలోని మరికొన్ని లోతట్టు ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను కూడా ఎంచుకుని ఉక్రెయిన్ ఈ దాడికి పాల్పడింది. ఇటీవలి కాలంలో రష్యా కీవ్ ఇతర ప్రాంతాలపై భీకర స్థాయిలో డ్రోన్ల దాడులకు పాల్పడుతూ , ఉక్రెయిన్‌కు భారీ నష్టం కలిగిస్తోంది. ఈ దశలోనే ఉక్రెయిన్ తమ భూభాగానికి వేల మైళ్ల దూరపు మారుమూల రష్యన్ ప్రాంతాలను ఎంచుకుని దాడులకు దిగడం కీలక పరిణామం అయింది. పైగా సైబీరియా ప్రాంతంపై ఉక్రెయిన్ దాడి జరపడం ఇదే తొలిసారి.

## విజయవంతంగా ముగిసిన కెటిఆర్ యుకె పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ నాయకుడు, ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ అనిల్ ఇంటికి ఎయిర్ పోర్ట్ నుంచే నేరుగా వెళ్లి కెటిఆర్ ఆయనను పరామర్శిం చారు. మలిదశ ఉద్యమంలో దశాబ్దకాలం కాలం పాటు ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణవాదాన్ని వినిపించిన అనిల్‌ను ఆప్యాయంగా పలకరించి కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. 28 తేదీన బిఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ కార్యవర్గం, సీనియర్ నేతలతో లండన్‌లో సమావేశమైన కెటిఆర్, పార్టీ చేపడుతున్న కార్యక్రమాలతో పాటు భవిష్యత్తులో నిర్వహించాల్సిన కార్యక్రమాల పైన చర్చించారు. 30వ తారీఖున బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో ప్రధాన ఉపన్యాసం ఇచ్చిన కెటిఆర్,ఆర్థిక రంగాన్ని స్థిరమైన వృద్ధితో నడిపించడంలో ప్రపంచానికి తెలంగాణ ఎలా దిక్సూచీగా మారిందో అద్భుతంగా వివరించారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ సంస్థలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పిడిఎస్ఎల్ సంస్థ నాలెడ్జ్ సెంటర్‌ను వార్విక్ యూనివర్సిటీలో మే 31 నాడు కెటిఆర్ ప్రారంభించారు. యుకె పర్యటన సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.**దలాస్‌లో కెటిఆర్‌కు ఘనస్వాగతం...** యుకె పర్యటన ముగించుకొని అమెరికాలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు కెటిఆర్ యుకె నుంచి అమెరికాలోని డల్లాస్‌కి బయలుదేరి వెళ్లారు. డాలస్‌కు చేరుకున్న కెటిఆర్‌కు బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ యుఎస్ఎ విభాగం ప్రతినిధులతో తెలంగాణ ఎన్ఆర్ఐలు, పార్టీ ముఖ్యనాయకులు, మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.

# ఒకేసారి మూడు నెలల రేషన్ షురూ

- సన్నబియ్యం జోరు
- ప్రస్తుతం నెలకు 1.9 లక్షల టన్నుల డిమాండ్
- మూడు నెలలకు ఆరు లక్షల టన్నులు

**హైదరాబాద్,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుదారులకు మూడు నెలల రేషన్ సరుకులు ముందస్తుగానే అందనున్నాయి. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. ఆదివారం నాడు రేషన్ షాపుల ద్వారా మూడు నెలల సన్నబియ్యం కోటాను పొందగలిగారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు మూడు నెలల రేషన్ సరుకులు ఒకేసారి పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తరాదిలో అధికంగా గోధుమ దిగుబడి ఉన్నందున అక్కడి గౌడౌన్స్ అన్నీ పూర్తిస్థాయిలో నిండిపోయి ఉన్నాయి. వాటిని ఖాళీ చేయడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున ఒకేసారి మూడునెలల సన్నబియ్యం సరఫరా చేయాలని కేంద్ర నిర్ణయం తీసుకుంది.**రాష్ట్రంలో ఆరు లక్షల టన్నుల బియ్యం అవసరం..** రాష్ట్రంలో దాదాపు 90లక్షల ఫుడ్ సెక్యూరిటీ కార్డులు(రేషన్ కార్డులు) ఉన్నాయి. వీటి కింద 2.85



కోట్ల మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారు. ఉచిత సన్నబియ్యం పథకం కింద రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్క లబ్ధిదారుడికి ఆరు కిలోల బియ్యం ఇస్తున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో చొప్పున వాటా ఉంటుంది. ప్రస్తుతం నెలకు దాదాపు 1.9 లక్షల టన్నుల బియ్యం పంపిణీ అవుతుంది.జూన్ ఒకటో తేదీ నుంచి తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకు మూడు నెలలకు సరిపడే విధంగా సన్నబియ్యం ఇచ్చేందుకు సుమారు 6 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం అవుతుంది. మేరకు మండల స్థాయి స్టాక్ పాయింట్లకు, అక్కడి నుంచి డీలర్లకు సన్న బియ్యంతో పాటు గోధుమలు, చక్కెర సరఫరాకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆహార భద్రత కార్డుదారులకు ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యం అందుతున్నది.ఇకపై మూడు నెలలకు కలిపి జూన్ నెల నుంచి ఒక్కొక్క లబ్ధిదారుడికి 18 కిలోల సన్నబియ్యం పంపిణీ జరుగుతుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జూన్, జూలై, ఆగస్టు కోటా బియ్యం పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 34,535 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు పంపిణీ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. **మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో..** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 619 రేషన్ దుకాణాల్లో జూన్ 1 నుంచి 30 వరకు రేషన్ దుకాణాలు తెరిచి బియ్యాన్ని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఒక్కో దుకాణంలో 100 నుంచి 150 క్వింటాళ్ల బియ్యం నిల్వ చేసే సామర్థ్యం ఉందని, ప్రతి లబ్ధిదారుకు అందించే బాధ్యత తమదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లాలో 34,535 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందించేందుకు కార్యాచరణ చేపట్టింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో 5,37,810 రేషన్ కార్డులు ఉండగా 18,65,353 మంది లబ్ధిదారులు ఉన్నారు.

# జిహెచ్ఎంసిలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ

**ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లు రద్దు చేయాలి**

**అక్రమాలకు తావిస్తోన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**సిఎం రేవంత్ రెడ్డికి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత లేఖ**

**హైదరాబాద్,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లో మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేసి వార్డుల వారీగా మళ్లీ టెండర్లు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సిఎం రేవంత్ రెడ్డికి ఆమె బహిరంగ లేఖ రాశారు. జిహెచ్ఎంసిలోని 150 డివిజన్లలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్‌కు సంబంధించిన పనులు చేపట్టేందుకు పిలిచిన టెండర్లలో స్థానిక కాంట్రాక్టర్లకు నష్టం కలుగుతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ పనులు చేపట్టేందుకు వినియోగించే వాహనాల్లో కొన్ని స్పెసిఫికేషన్స్ ఉండాలనే నిబంధనలు పెట్టారని ఆ స్పెసిఫికేషన్స్ ఉన్న వాహనాలను విక్రయించే డీలర్లు హైదరాబాద్‌లో ఇద్దరే ఉన్నారని వివరించారు.టెండర్లలో పాల్గొన్న స్థానిక కాంట్రాక్టర్లకు ఆయా డీలర్లు వాహనాలు సరఫరా చేసేందుకు సమ్మతి ఇవ్వకపోవడంతో వారు కర్ణాటక డీలర్ల నుంచి ఎంఒయు తీసుకొని టెండర్లలో పాల్గొన్నారని తెలిపారు. ఆ కాంట్రాక్టర్లు ఎంఒయుకు సంబంధించిన ఫిజికల్ కాపీలు సమర్పించడానికి





జిహెచ్ఎంసిలోని కొందరు అధికారులు తగినంత సమయం ఇవ్వడం లేదని.. మెడపైకి కత్తి పెట్టి కొన్ని గంటల వ్యవధిలోనే కాపీలు సమర్పించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఫిజికల్ కాపీలు సమర్పించలేదనే సాకు చూపించి స్థానిక కాంట్రాక్టర్లను టెండర్లలో డిస్ క్వాలిఫై చేసి తాము ముందే ఒప్పందం కుదుర్చుకున్న రెండు సంస్థలకు లబ్ధి చేకూర్చేలా కొందరు అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ప్రచారంలో ఉన్నదని తెలిపారు. ఈ పనుల కోసం గతంలో వినియోగించిన వాహనాల ద్వారా రెండు, మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించే అవకాశం ఉండేదని, ఇప్పుడు జిహెచ్ఎంసి జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న స్పెసిఫికేషన్స్ ఒక విదేశీ కంపెనీకి చెందిన వాహనాలకు మాత్రమే ఉన్నదని పేర్కొన్నారు.ఆ వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదని మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. కేవలం ఆ కారణంతోనే ఒక ఏడాదికి గతంలో అయ్యే వ్యయం రూ.5.40 కోట్లు అయ్యే వ్యయం రెట్టింపు కన్నా ఎక్కువగా పెరిగి రూ.11.25 కోట్లకు చేరిందని, అంటే ఏటా రూ. 5.85 కోట్ల ప్రజాధనం అధనంగా ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. మున్సిపల్ శాఖను ముఖ్యమంత్రి చూస్తున్నందున ఆ శాఖ పరిధిలోని జిహెచ్ఎంసి టెండర్లలో తెలంగాణ బిసి కాంట్రాక్టర్లకు అన్యాయం జరుగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేసి గతంలో మాదిరిగా వార్డుల వారీగా మళ్లీ టెండర్లు పిలిస్తే 150 మంది కాంట్రాక్టర్లకు ఉపాధి కలుగుతుందన్నారు. దీనికి విరుద్ధంగా సిహెచ్ఎంసి జోన్‌ల వారీగా టెండర్లు పిలవడంతో తొమ్మిది టెండర్లు మాత్రమే దాఖలు చేసే అవకాశం లభించిందని, ఆ తొమ్మిది టెండర్లను కూడా రెండు సంస్థలకే కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. జిహెచ్ఎంసిలో టెండర్ల పేరుతో ప్రజాధనం దుర్వినియోగానికి ప్రయత్నిస్తోన్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు.

## ఈ నెల ఐదో తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం

**హైదరాబాద్,జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):**ఈ నెల 5న కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. ఇవాళ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు.రాజీవ్ యువ వికాసానికి ఊహించినదానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు.మరింత లోతుగా విశ్లేషించి లబ్ది దారులను గుర్తించాలని నిర్ణయించాలన్నారు. ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు.

## పాలసీ వెల్లడికి తక్షణ పార్లమెంట్

- కేంద్రానికి కాంగ్రెస్ డిమాండ్ తీవ్రతరం



**న్యూఢిల్లీ జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ప్రత్యేక సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇటీవల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) అనిల్ చౌహాన్ మన సైనిక చర్యలపై కొన్ని విషయాలను ప్రస్తావించారు. మనం యుద్ధ విమానాలను పోగొట్టుకోవల్సి వచ్చిందని అంగీకరించారు. ఈ దశలో ఇక జాప్యం లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సెషన్ కు పిలుపు ఇవ్వాల్సి ఉంది. దేశ సైనిక, విదేశాంగ పాలసీ వ్యూహాలపై పార్లమెంట్ ద్వారా జాతికి సరైన వివరణ ఇచ్చుకోవల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆదివారం డిమాండ్ చేశారు.ఆపరేషన్ సిందూర్ వాస్తవాలు జాతికి తెలియాల్సి ఉంది. భిన్న కథనాలతో ప్రజలలో గందరగోళానికి దారితీస్తుందని ఆయన తెలిపారు. ఇప్పుడు మన దేశ రక్షణ సన్నద్ధత, మన వ్యూహాలు ఏ విధంగా ఉన్నాయనేది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ సెషన్ అత్యవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలను ఈ కీలక విషయాలలో పరిగణనలోకి తీసుకుని వ్యవహరించడం మేలని హితవు పలికారు. జనరల్ అనిల్ చౌహాన్ సింగపూర్‌లో ఓ ఇంటర్వూలో పేర్కొన్న విషయాలు రక్షణ విషయంలో మన వైఫల్యాలను చాటుతున్నాయని రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భద్రత విషయాలలో దాపరికాలతో ఇకపై పరిస్థితి మరింత దిగజారుతుందని , ఈ విషయం కేంద్రం గుర్తించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

# డిసిపి బెదరకోట జనార్దన్ సేవలు అందరికి ఆదర్శం








**● ఉద్యోగ విరమణ చేసిన బెదరకోట సన్మాన సభలో వక్తలు ● మచ్చలేని అధికారికి వెల్లువెత్తిన అభిమానం**

**● డిసిపి బెదరకోట జనార్దన్ కు ఘనంగా సన్మానం**

**● హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ జెడ్పి చైర్మన్ డా. ఎం సుధీర్ కుమార్**

**హనుమకొండ, జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీసు అధికారిగా బెదరకోట జనార్దన్ చేసిన సేవలు మరువలేనివని, అయన అందరికి ఆదర్శంగా నిలిచారని పలువురు ప్రశంసించారు. వరంగల్ క్రైమ్ డిజిపిగా ఉద్యోగ విరమణ చేసిన బెదరకోట జనార్దన్ సన్మాన సభ శనివారం రాత్రి హనుమకొండ చింతగట్టులోని కె ఎల్ ఎన్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి పలు జిల్లాల నుండి పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది, హుజురాబాద్, సైదాపూర్ ల నుండి అయన బాల్య మిత్రులు, బంధువులు, అభిమానులు హాజరయ్యారు. ఉద్యోగవిరమణ చేసిన జనార్దన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత పోలీసు అధికారి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డా. ఎం సుధీర్ కుమార్ లతో పాటు 1989 బ్యాచ్ పోలీసు అధికారులు, వరంగల్, కరీంనగర్ పూర్వ జిల్లాలతో పాటు పలు జిల్లాల్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు



వక్తలు మాట్లాడుతూ.. జనార్దన్ 1989 లో పోలీసు శాఖలో ఎస్సైగా విధుల్లో చేరి సి ఐ గా ఎసిపిగా పనిచేసి డిసిపి గా ఉద్యోగ విరమణ చేసారని, 36 ఏళ్ల పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి మంచి అధికారిగా, మచ్చలేని వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారని, ఆయా హోదాలకు వన్నె తెచ్చారని ప్రశంసించారు. అయన వరంగల్లో ఉద్యోగంలో చేరి ఇక్కడే ఉద్యోగ విరమణ చేయడం, అన్ని వర్గాలతో మంచి సంబంధాలు కలిగి ఉండి, అందరి ఆదరాభిమానాలు చూరగొన్నారని ప్రశంసించారు. అవినీతి, అక్రమాలకు దూరంగా ఉన్నారని, అయన ఎక్కడా పోలీసు అధికారి అన్న భావన రాకుండా.. సామాన్య సిబ్బందితో సైతం మమేకమై పనిచేశారని, తనవద్దకు వచ్చే వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసారని అన్నారు. అయన మూడేళ్లపాటు విద్యుత్ శాఖలో చీఫ్ విజిలెన్స్ అధికారిగా పనిచేసిన కాలంలో మంచి పేరు తెచ్చుకున్నారని, ఎన్నో సమస్యలు పరిష్కరించారని, మానవతా దృక్పధంతో పనిచేసి సామాన్య విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేసారని ప్రశంసించారు. హుజురాబాద్, సైదాపూర్, హనుమకొండ ప్రాంతాల నుండి వచ్చిన పోలీసు అధికారులు, మిత్రులు, అభిమానులు జనార్దన్ ను పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మాన పత్రాలు, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఎసిపి కొత్త దేవేందర్ రెడ్డి, కాజీపేట ఎసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి, విజిలెన్స్ ఎస్పీ రంగరాజు భాస్కర్, విశ్రాంత అధికారులు మహేష్, సంజీవ రావు, తాళ్లపల్లి సుదర్శన్ గౌడ్, రామ్ నర్సింహా రెడ్డి, దామెర నర్సయ్య, విద్యుత్ శాఖ ఫైనాన్స్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి, హుజురాబాద్ నుండి ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, చొల్లేటి కిషన్ రెడ్డి, వడ్లూరి విజయ్ కుమార్, కొలిపాక శ్రీనివాస్, కొండపాక శ్రీనివాస్, ఆడెపు సూర్యం, వంగల హన్మంతు గౌడ్, రాజేందర్, సొల్లు దశరథం, పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావులకార్ వెంకటేష్, హుజురాబాద్ పూర్వ విద్యార్థులు శివ రతన్ సింగ్, అజేంద్ర కుమార్ రాథోడ్, ఆలేటి రవీందర్, విడపు రాజు, గోలి శ్రీనివాస్, పవన్, గౌరిశెట్టి సోమేశ్వర్, మల్లేశం, అనుమాండ్ల ప్రసాద రెడ్డి, చందుపట్ల రామ్మూర్తి, మంచికట్ల మహేందర్, ప్రసాద్, చీకట్ల సమ్మయ్య, ఖైరున్నీసా బేగం, పాత్రికేయులు చాడ వెంకట్ రెడ్డి, ఎన్ బుచ్చిరెడ్డి, గడ్డం రాజిరెడ్డి, సైదాపూర్ నుండి కొత్త అశోక్ రెడ్డి, కూతురు విద్వాన్ రెడ్డి, వేముగంటి భాస్కర్ రావు, కొండా గణేష్, తొంట ఓదెలు, అనగోని వీరన్న గౌడ్, ముత్యాల వీరా రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 3 నుండి రెవెన్యూ సదస్సులు

**- బయ్యారం తహశీల్దార్ నాగరాజు**

**బయ్యారం, జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ని ర్వహించనున్నట్టు తహ సీల్దార్ సిహెచ్.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామ రైతులు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## పద్మశాలి సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింత

**● ఇస్మాయిల్ ఖాన్ పెట్‌లో పద్మశాలి సంఘం భవనాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు ● ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించిన పద్మశాలి సంఘం**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** పద్మ శాలి సంఘం భవానికి అదనంగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తనవంతు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. పద్మశాలిలు అగ్గిపెట్టెలో చీరలు నేసి, రాజులను మెప్పిం చిన చరిత్ర ఉందన్నారు గత ప్రభుత్వంలో కుల సంఘాలను ఆదరిస్తు,వారికి కావలసిన అన్ని రకాల కమ్యూనిటీ భవనాలకు కృషి చేసిందన్నారు.రఘు, సుధీర్ రెడ్డి, జీవి శ్రీనివాస్, విఠల్, శ్రీధర్ రెడ్డి, మల్లేశం , పద్మశాలి సంఘం నేతలు ఉన్నారు.

# గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

**● విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి ● చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి**

**● ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్**

**హనుమకొండ, జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** గౌడ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆదివారం హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ భవనం లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోపా హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు డా. చిర్ర రాజు గౌడ్ డా. లక్ష్మినారాయణ గౌడ్ లు సభ అధ్యక్షతన జరుగగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కత్తి వెంకటస్వామి గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో గౌడ విద్యార్థులు ఎంతో మంది కష్టపడి చదువుల్లో రాణిస్తున్నారని, వారిని మరింత ఉత్తేజ పరుస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా, సమాజ సేవకులుగా రాబోయే





బావి భారతానికి నిర్దేశకులుగా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) ఆధ్వర్యంలో ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, సెల్ ఫోన్లు, మత్తు పానీయాలకు బానిసలై విద్యార్థుల భావి భారత జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కన్న కలలను వమ్ము చేయకుండా కష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై ఎంతో నమ్మకంతో కడు పేదరికంలో ఉన్నప్పటికీ వ్యయ ప్రయాసలకు ఓర్చుకుని కష్టపడి చదివిస్తే స్నేహం ముసుగులో కొందరు విద్యార్థులు చెడిపోతూ చదువులను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆందోళన చెందారు. గౌడ విద్యార్థులు ఐఐటీ, మెడిసిన్ ఐఏఎస్, ఐపీఎస్ లాంటి చదువులపై గురిపెట్టి ఆ లక్ష్యాన్ని చేదించే దిశగా కష్టపడి చదవాలన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో రాణించిన గౌడ జాతి ఆణిముత్యాలైన 90 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నగదు పారితోషకం, షీల్డ్ తో పాటు శాలువాలు కప్పి, మెమొంటోలు ఇచ్చి ముఖ్య అధితులచే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోపా మాజీ అధ్యక్షులు డా. బి. విజయ్ భాస్కర్ గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి శ్రీనివాస్ గౌడ్, గౌడ ప్రతిభ పురస్కార్ కార్యక్రమ కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గోపా వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్, బూర విద్యాసాగర్ గౌడ్, తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, ఏసీపీ నాగయ్య గౌడ్, మార్క విజయ్ గౌడ్, పొగాకు అశోక్ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, డా. బొమ్మెర కుమారస్వామి గౌడ్, బత్తిని రమేష్ గౌడ్, అంబాల సూర్యనారాయణ గౌడ్, గట్టు సత్య నారాయణ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, వల్లల జగన్ గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్, పోశాల కుమారస్వామి, కంకటి సాగర్, మార్క రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బరువెక్కిన గుండెతో అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**● తన ప్రాణ స్నేహితుడు దేశినేని హనుమంతరావు భౌతిక కాయానికి పూలామాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ● తన ప్రాణ స్నేహితుడి అంతిమయాత్రలో కంటతడి పెట్టుకున్న ఎమ్మెల్యే ● అంతిమయాత్రలో పాల్గొన్న డా.కడియం కావ్య - డాక్టర్ నజీర్ దంపతులు ● అంతిమయాత్రలో భావోద్వేగానికి లోనైన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**హనుమకొండ, జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** అత్యంత ఆప్తులు, తమ కుటుంబంలో ఒకరిగా ఉన్న హనుమంతరావుని కోల్పోవడం





బాధాకరం అన్నారు. సీనియర్ నాయకులు దేశినేని హనుమంతరావు భౌతిక కాయానికి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య – డాక్టర్ నజీర్ దంపతులు, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తన ప్రాణ స్నేహితుడి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. బరువెక్కిన హృదయంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమంతరావుకి చివరి వీడ్కోలు పలికారు. తనకు అత్యంత సన్నిహితుడైన హనుమంతరావుని కోల్పోవడం బాధాకరమని అన్నారు. నిత్యం నా శ్రేయస్సు కోసం ఆలోచించే సన్నిహితుని మరణం నాకు వ్యక్తిగతంగా తీరనిలోటని అన్నారు. అనంతరం హనుమంతరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలియజేశారు. హనుమంతరావు అంతిమ యాత్రలో పాల్గొన్న ఎంపీ భావోద్వేగానికి లోనయ్యారు. అత్యంత ఆప్తులైన హనుమంతరావు మరణం తమ కుటుంబానికి తీరానికి లోటన్నారు. హనుమంతరావు అంతిమయాత్రలో ఎంపీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## ఫ్రెండ్లీ మ్యాచ్ సిరిసిల్ల వెర్సెస్ గంగాధర మ్యాచ్‌లో గెలుపొందిన గంగాధర టీమ్

**గంగాధర, జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలో గత నలభై రోజులుగా జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా ఈరోజు నిర్వహించిన ఫ్రెండ్లీ మ్యాచ్ లో సిరిసిల్ల జట్టు పైన గంగాధర జట్టు విజయం సాధించింది. ఈమ్యాచ్ కి కప్స్ స్పాన్సర్ చేసిన గంగాధర ఉపసర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్. పాల్గొన్న. యువనాయకుడు ఠాగూర్, క్రికెట్ కోచ్ గంట విజయ్, కట్ల శ్రీనివాస్,మనోజ్, నరేష్, ప్రణయ్,రాంకీ,శ్రీకాంత్,సిరిసిల్ల క్రికెట్ కోచ్ సాయి కుమార్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి ఎమ్మెల్యే కు ఆహ్వానం

**- రామేశ్వరంబండ అంబేద్కర్ సంఘం**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీలో ఈ నెల 6వ తేదీన నిర్వహించ తలపెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందించిన అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు. భవిష్యత్తు తరాలకు మహనీయుల ఆశయాలను అందించాలన్న లక్ష్యంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలో దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి

**- నల్లు సుధాకర్ రెడ్డి**

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

**మహబూబాబాద్ జిల్లా, జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** మోడీ 11 ఏళ్ల పాలన లలో దేశంలో ఆర్థిక అసమానతలు మునుపెన్నడూ లేని విధంగా విపరీతంగా పెరిగిపోయాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు సిపిఐ చిన్నగూడూరు మండల మూడవ మహాసభ మండల కేంద్రంలో జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు దాసోహమై ప్రజల సంపదను దోచుపెడుతూ ఒక్క శాతం ధనవంతుల చేతిలో 45 శాతం సంపద కేంద్రీకృతమై ఆకలి దారిద్రం నిరుద్యోగిత అనారోగ్యం మునుపెన్నడూ లేని విధంగా పెరిగిపోయాయని ఆరోపించారు సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు సిపిఐ మండల కార్యదర్శి గారు మూడవసారి గంజి శేషాద్రి రెడ్డి సహాయ కార్యదర్శిగా దొంతు స్టాలిన్ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది ఈ మహాసభ లో సిపిఐ సీనియర్ నాయకులు రామడుగు బ్రహ్మం, పోలేపాక వెంకన్న, ఒగ్గుల వెంకన్న, కందుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు




# కరాచీ బేకరీలో అపరిశుభ్రత

- ప్రజారోగ్యానికి పెనుముప్పు!
- రిటైర్డ్ ఎంఈఓ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టె జమదగ్ని



**హుజరాబాద్, జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజరాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో ఉన్న కరాచీ బేకరీ ఆరోగ్య భద్రతా ప్రమాణాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బేకరీ ముందున్న రోడ్డు పక్కన ఒక డ్రమ్ములో కుళ్ళిపోయిన బేకరీ ఐటమ్స్ పడి ఉండడం దీనికి ప్రధాన కారణం. ఈ వ్యర్థాలపై ఈగలు, దోమలు విపరీతంగా వాలుతున్నాయని, అవే ఈగలు, దోమలు బేకరీ లోపల ప్రవేశించి ఆహార పదార్థాలపై వాలి అమ్ముతున్నారని రిటైర్డ్ ఎంఈఓ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టె జమదగ్ని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి వల్ల బేకరీలో తయారుచేసిన,ఆహార పదార్థాలపై పిల్లలు మోజుపడి తినడం వల్ల వారి ఆరోగ్యం అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారువిక్రయించిన ఆహార పదార్థాలు తినేవారిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఇప్పటికే కొంతమందికి మోషన్స్ (అతిసారం), జ్వరాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. పరిశుభ్రత లేకపోవడం వల్ల ఇలాంటి రకరకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గొట్టె జమదగ్ని అన్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో, ఆహార భద్రత, పరిశు భ్రత పట్ల బేకరీ యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం ప్రజల ఆరోగ్యానికి పెను ప్రమాదమని ఆయన హెచ్చరించారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బేకరీలో పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## గిరిజన సైనిక పాఠశాలకు ప్రవేశ పరీక్ష ఏది

- గిరిజన విద్యార్థుల ఆవేద, తల్లిదండ్రులు మనోవేదన
- అశోక్ నగర్ సైనిక పాఠశాలకు ప్రవేశపరీక్ష పెట్టకపోవడానికి ఆంతర్యం ఏంటి
- రుక్మాపూర్ సైనిక పాఠశాలకు ప్రవేశ పరీక్ష పెట్టారు కదా
- కరోనా సమయంలోనే ప్రవేశ పరీక్ష పెట్టారు కదా ఇప్పుడు ఎందుకు పెట్టలేదు
- కోచింగ్‌లు పంపించి వేలడబ్బులు ఖర్చుపెట్టి వేచిచుస్తున్న విద్యార్థుల పరిస్థితి ఏంటి




**ఖానాపూరం, మే 30, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని గిరిజన సైనిక పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఏది అని విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశోక్ నగర్ గిరిజన సైనిక పాఠశాల కు ప్రవేశ పరీక్ష పెట్టకపోవడానికి మతాలబు ఏంటి అని తల్లిదండ్రులు వారి బాధను పీసీ డబ్ల్యూ న్యూస్ రిపోర్టర్ తెలియజేశారు. 5 వ తరగతి విద్యార్థులను సంవత్సరం కాలం పాటు కోచింగ్ పంపించి ప్రవేశ పరీక్ష ఎప్పుడు ఎప్పుడు అని చూసి చూసి అలసిపోయారు,అని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. 15 రోజులలో పాఠశాలు పునః ప్రారంభమవుతున్నాయని తెలిసి తల్లి తండ్రుల ఆవేదన, వేల రూపాయలు పెట్టి కోచింగ్లు పంపి కూడా ప్రయోజనం లేదని బాధపడుతున్న తల్లిదండ్రులు, రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ప్రవేశలకు ప్రవేశ పరీక్ష పెట్టినప్పుడు గిరిజన సైనిక పాఠశాలకు ప్రవేశాలు పెట్టకపోవడం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. దీనిలో అంతరాయం ఏంటి ఎన్నో ఆశలతో ఎదురుచూసిన విద్యార్థుల పరిస్థితి ఏంటి వారి తల్లిదండ్రులు కన్న కలలు ఏవి, ప్రభుత్వమే ఈ విధంగా చేసిందా లేక, ఇలా ఎందుకు జరిగింది. అని విద్యార్థుల తల్లిదండ్రులు అనుకుంటున్నారు. కరోనా సమయంలో క్లిష్ట పరిస్థితుల్లోనే ప్రవేశ పరీక్ష పెట్టినప్పుడు ఇప్పుడెందుకు పెట్టలేదని అనుకుంటున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆసరాగా నిలిచిన యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు

**హనుమకొండ, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బిర్రు సమ్మయ్య ఇటీవల మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిర్రు రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సాయం కింద 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బిర్రు రాజు మాట్లాడుతూ.. బాధితుని కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాల తోడుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్ అదేవిధంగా నల్లబెల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ బిర్రు చంద్రయ్య, బిర్రు యాకయ్య, సంపత్ రెడ్డి, మరుపట్ల ప్రశాంత్, చిన్నబోయిన వెంకన్న, మంద నిరంజన్, సదానందం, దొడ్డల వీరస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మైనర్‌లకు మద్యం విక్రయాలు చేస్తున్న వైన్స్...?

- వైన్ షాప్‌లోనే మద్యం సిట్టింగ్‌లు
- అంతా మా ఇష్టం...!
- చూసి చూడనట్లు అధికారులు



**బయ్యారం, జూన్ 1(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో మూడు వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి నిబంధనలకు తూట్లు పొడుస్తూ గత కొన్ని రోజులుగా గడువు దాటిన బీర్ సీసాల పై ఎక్స్ పైరీ డేట్ అయిపోయినా మద్యం విక్రయాలకు పాల్పడుతూ,మద్యం ప్రియుల ప్రాణాల మీదకు తెస్తున్నట్లు పలువురు మద్యం వినియోగదరుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా 18 సంవత్సరాలు నిండని మైనర్ లకు మద్యం అమ్మకూడదని , ప్రభుత్వ, అబ్కారి శాఖ నిబంధనలు ఉన్నా అవేమి పట్టింపు లేకుండా,మండలంలో వైన్ షాప్ లో మైనర్ బాలుడు తన స్నేహితులతో మద్యం సేవిస్తూ ఉన్నారు. దీనితో మండలంలో సిండికేట్ వైన్ షాపులలో ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టింపు లేక పోవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిండికేట్ వైన్ షాపులలో నిరంతరం నిఘా పెట్టి మైనర్ లకు మద్యం అమ్మే వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వైభవంగా ముగుసిన నాయిని టి 10 క్రికెట్ టోర్నమెంట్

- మొదటి విజేతగా కాజీపేట సురేష్ టీమ్,రెండో విజేతగా నిలిచిన అలంకార్ ఫిరోజ్ టీమ్..
- విజేతలకు కప్ ,బహుమతులను అందించిన ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాయిని విశాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గడిచిన 14 రోజులుగా నిర్వహించిన NAINI T-10 లీగ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. 14 రోజుల పాటు నిర్వహించిన ఈ క్రికెట్ పోటీలలో మొత్తంగా 176 టీమ్ లు పాల్గొన్నాయని గెలిచిన వారిని ఓడిన టీమ్ సభ్యులు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే నాయిని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఈ టోర్నమెంట్ రెండో సీజన్ ను విజయవంతంగా నిర్వహించామని, పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలుగా నిలిచారని అన్నారు. నేడు జరిగిన ఈ కార్యక్రమం ద్వారా నాయిని విశాల్ రెడ్డి ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా బడిన టీమ్ నాయిని నిర్వాహక బృందాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని అభినందించారు. ఫైనల్ లో తలపడిన రెండు జట్లు అలంకార్ ఫిరోజ్, కాజీపేట సురేష్ ల మధ్య జరిగిన మ్యాచ్ కాజీపేట సురేష్ టీమ్ ప్రథమ స్థానంలో నిలిచి కప్ తో పాటు రూ.100000/- ల బహుమానం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు. రెండో విజేతగా నిలిచిన అలంకార్ ఫిరోజ్ టీమ్ కప్ రూ.50000/-ల బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె అల్లుడు డా.శ్రీ గోదా విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

- ఈ సందర్భంగా నిర్వహించిన రెజ్లింగ్ పోటీలను వీక్షించిన కాట శ్రీనివాస్ గౌడ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు మండలం పాశమైలారం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి ఆలయ 2వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, అమ్మవారి దర్శనం తీసుకుని ఆశీర్వాదాలను పొందారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన రెజ్లింగ్ పోటీలను కాట శ్రీనివాస్ ప్రత్యక్షంగా వీక్షించారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించిన ఆయన,గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు యువతలో ఉత్తేజాన్ని కలిగిస్తాయి. క్రీడల ద్వారా దేహస్ఫూర్తి మాత్రమే కాదు, జీవన శైలి మారుతుంది అని పేర్కొన్నారు.

# పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇచ్చిన ప్రజా ప్రభుత్వం

- ఇంతి కలల సౌధం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం
- ఇళ్ళలో పైసలు వసూలు చేశారని చెప్తే పాతిక వేల బహుమానం..
- ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు
- పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఇవ్వని ఘనత గత పాలకులది!
- 660 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే,మేయర్,కమిషనర్..









**హనుమకొండ, జూన్ 1 (పీసీడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజల జీవితాల్లో నేడు అసలైన పండుగ వాతావరనం కనిపిస్తుందని,ఇంతి కలల సౌధం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం అయ్యిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పశ్చిమ నియోజవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిన క్రమంలో నేడు నగర మేయర్ గుండు సుధారాణి,నగర కమీషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలసి 660 మంది లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. ఇందిరమ్మ లేని ఇల్లు లేదని, పదేళ్లలో పరిపాలించిన పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని, ఇప్పట్లో ఎన్నికలు లేవు కానీ మీ సంక్షేమంపై దృష్టి సారించాం.గెలిచిన మరుసటి రోజు నుంచే ప్రజల్లో ఉంటున్నాం. అర్హులకు మాత్రమే ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం,ప్రతినిధి బృందం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరికి డబ్బులు ఇచ్చిన సహించేది లేదని, మా పార్టీ వారైన,అధికారైన డబ్బులు తీసుకున్నట్టు తెలియజేస్తే పాతిక వేలు ఇస్తానన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలనేదే నా ఆకాంక్ష%ా% అని, స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని మేము ప్రయత్నం చేస్తున్నాం.రోడ్డు చిరు వ్యాపారులకు అండగా మేము ఉంటం. ప్రతిపక్షాల మోసపూరిత మాటల వలలో పడొద్దు. ఇందిరమ్మ ఇండ్లలో అర్హులకు కొన్ని చోట్ల ఎంపిక కాలేదు అని నా దృష్టికి వచ్చిందని, అర్హత ఉండి పేరు రాని వారికోసం ప్రత్యేకంగా ప్రయత్నం చేస్తానన్నారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అంతక ముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

# వేములవాడ రాజన్న ఆలయ గోశాల నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం..

- నిర్లక్ష్యం ద్వారా కోడెలు పిట్టల రాలిపోయాయి.
- ఇందుకు కారణమైన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి....
- వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు

**వేములవాడ,జూన్1(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదివారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా చీమ చిటిక్కుమన్న మాట్లాడే స్థానిక శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ కోడెల మృత్యువాత పడుతున్న ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.గత ఆరు మాసాల క్రితం మంత్రి కొండా సురేఖ ఇచ్చిన సిఫారసు లేక తో ఒకరికి 60 కోడేలు కేటాయించడం ద్వారా ఈ పంపిణీ ఆగిపోయిన విషయం తెలిసిందే అని చెప్పారు. తెలంగాణలోనే ఇంట్లో శుభకార్యం జరిగిన ముందుగా రాజన్నకు మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీలో భాగంగా ప్రతినిత్యం స్వామివారికి కోడెలు సమర్పిస్తున్నారని తెలిపారు. మరో వైపు గుడి బంద్ చేస్తారన్న ప్రచారంలో భాగంగా భక్తులు ప్రతినిత్యం వేలాదిగా తరలివస్తూ అత్యంత ప్రీతిపాత్రమైన స్వామివారికి నిజకోడెను కూడా భక్తులు సమర్పించుకుంటున్నారని తెలిపారు. ఆరు మాసాలుగా కోడెల పంపిణీ ప్రక్రియ నిలిచిపోగా, దీంతో



తిప్పాపూర్ గోశాలలో కేవలం 500 కోడెలు మాత్రమే ఉంచే స్థలంలో 1200 కు పైగా కోడెలను ఉంచడం ద్వారా అనారోగ్యం బారిన పడి సరియైన ఆహారం అందక మృత్యువాత పడుతున్నాయన్నారు. సాక్షాత్తు పశు వైద్యాధికారులే నిర్ధారించడం దురదృష్టకరమన్నారు. స్వామివారికి అత్యంత ప్రతిపాత్రమైన కోడె ముక్కు ద్వారా సాలిన 22 కోట్ల ఆదాయం వస్తుండగా కనీసం వాటికి ఆహారం పెట్టలేని దుస్థితిలో రాజన్న ఆలయ అధికారులు ఈ ప్రభుత్వం ఉండడం దురదృష్టకరం అన్నారు. 500 చోట 1200 కు పైగా కోడేలు ఉండడం కనీస ఆహారం లేక మృతి చెందడం లో అధికారులకు నాయకులకు కనీస మానవత్వం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అసలు రాజన్న కోడెలకు ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు, ఏమైనా వైద్య సదుపాయాలు కల్పించి మందులు కొనుగోలు చేశారా మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.చనిపోయిన తర్వాత మాత్రమే అధికారులు హడావిడి చేస్తూ పంపిణికి సిద్ధమవుతున్నట్లు కలెక్టర్ ప్రకటన చేస్తున్నారు. గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా పకడ్బందీగా పంపిణీ జరగాలని సూచించారు. ఇకపై రాజన్న కోడెలకు శాశ్వత పరిష్కారంగా 50 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి వాటిని కాపాడి భక్తుల మనోభావాలను గౌరవించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే భక్తుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. రాజస్థాన్ ప్రాంతంలో 2వేల ఎకరాల్లో 1లక్ష 50 వేల కోడెలను సంరక్షిస్తున్నారని అక్కడిలాంటి ప్రదేశాలకు వెళ్లి అధ్యాయనం చేసి కాపాడాలని సూచించారు.

---

## భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - సీరోలు తహసీల్దార్ పున్నం చందర్

**కురవి,జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):**భూ సదస్సులు శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీరోలు మండల తహసీల్దార్ పున్నం చందర్ అన్నారు. భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా జూన్ నెల మూడవ తేదీ నుంచి 20వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. వారు మాట్లాడుతూ భూ యజమానులు రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డులలో పేర్లు నమోదు కాకపోయినా ఇంకా ఇతర భూ సమస్యలు ఉన్న పరిష్కారం కొరకు గ్రామాల యందు నిర్వహించే సదస్సులలో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు.**భూ భారతి రెవెన్యూ సదస్సులు – షెడ్యూల్ వివరాలు :** సీరోలు మండలంలో 3,4 తేదీలలో సీరోలు జడ్పీహెచ్ఎస్5,6 తేదీలలో మన్నెగూడెం రైతు వేదిక 9,10 తేదీలలో చింతపల్లి ఎంపీపిఎస్,11,12 తేదీలలో తాళ్ళసంకీస రైతు వేదిక 13,14 తేదీలలో ఉప్పరగూడెం ఏం పియుపిఎస్, 16,17 తేదీలలో కాంపెల్లి రైతువేదికల నందు నిర్వహిస్తామని, గ్రామస్తులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పున్నం చందర్ కోరారు.

## షేర్ అలీ బాబా దర్గా వద్ద మినీ హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయండి...

### - సుడా చైర్మన్‌కు దర్గా కమిటీ పాలకవర్గం వినతి...

**కరీంనగర్,జూన్1(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలోని ఎనిమిదవ డివిజన్ పరిధిలోని కేబుల్ బ్రిడ్జ్ శివారులో గల హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గా ఆవరణలో మినీ హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కేబుల్ బ్రిడ్జి చౌరస్తా నుండి దర్గా వరకు ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేయాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి హజరత్ షిరలీ బాబా దర్గా కమిటీ పాలకవర్గ సభ్యులు ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సుడా నిధులతో త్వరితగతిన మినీ హైమాస్ట్ లైట్లు దిగువన ఉన్న ఫౌంటెన్ నుండి దర్గా వరకు ఎల్ఈడి మెర్క్యూరీ విద్యుత్ దీపాలను అమరుస్తామని దర్గా వద్ద స్థానిక ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణతో కలిసి మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కు దర్గా కమిటీ పాలకవర్గ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీ, ప్రధాన కార్యదర్శి నదీమ్, యూసుఫ్ బేగ్, అలీ, సలీం, ఫహీం, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



---

# ప్రజల జీవితాల్లో.. పండుగ వాతావరణం

- లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి

**హనుమకొండ, జూన్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నేడు పేద ప్రజల జీవితాల్లో అసలైన పండుగ వాతావరణం కనిపిస్తోందని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ–రజాలి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, అధికారులు ఆదివారం లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఇదే కార్యక్రమంలో 63వ డివిజన్ లోని లబ్ధిదారులకు కార్పొరేటర్ విజయశ్రీ–సయ్యద్ రజాలి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం కార్పొరేటర్ విజయశ్రీ–రజాలి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ అని, ఇందిరమ్మ అంటేనే కాంగ్రెస్ అని, వరంగల్ పశ్చిమ లో నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ.. ముందుకు వెళ్తున్నామన్నారు. 63వ డివిజన్ లో లబ్ధిదారులు ఇండ్ల మంజూరు పత్రాలు అందుకోవడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తూ.. ప్రజల మధ్య ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# బండి సంజయ్ కుమార్ మాటలు అర్ధ రహితం...

- ఇందిరాగాంధీని అటల్ బిహారీ వాజ్ పేయి దుర్గామాతాగా అభివర్ణించారు.
- భాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి.
- పది సంవత్సరాలు బిఆర్ఎస్ తో అంటగాగింది మీరే కదా..
- సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తిచేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శలా.
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి మాటలను ఖండించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి...

**కరీంనగర్,జూన్1(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మాటలు అర్ధరహితంగా ఉన్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధంపై వాస్తవాలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేశద్రోహి అనడాన్ని ఇందిరాగాంధీని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఆనాడు పాకిస్థాన్ అరాచకాలు చూసి బంగ్లాదేశ్ ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ఉక్కు మహిళ ఇందిరాగాంధీకే దక్కుతుందని ఇప్పటిలాగా అమెరికా జోక్యం చేసుకుని యుద్ధం ఆపాలని చూస్తే ఇందిరాగాంధీ వినలేదని ఇందిరా గాంధీ పోరాటపటిమను మెచ్చుకొని బిజెపి వ్యవస్థాపకులు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి దుర్గా మాతాగా అభివర్ణించారని బండి సంజయ్ కుమార్ కు చరిత్ర తెలువకపోతే తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ తో అంటగాగి పార్లమెంటులో అన్ని బిల్లులకు బిఆర్ఎస్ ఎంపిల మద్దతు తీసుకొని బిఆర్ఎస్ అవినీతిలో భాగస్వాములైన మీరు ఇప్పుడు బిఆర్ఎస్ కు కాంగ్రెస్ కు ముడి పెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ల్ వర్షాలు పదిహేనురోజులు ముందు వచ్చినప్పటికి రైతుకు ఎటువంటి నష్టం జరుగకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసినందుకు ప్రశంసించాల్సింది పోయి విమర్శించడమేంటని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్,బిజెపి కలిసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికి చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీలను అమలు పరస్తున్నామని అన్నారు.రాజీవ్ యువవికాసం ద్వారా స్వయంఉపాధి కల్పన కల్పించడాన్ని మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడాన్ని చూసి తట్టుకోలేక ఉనికి కోసం విమర్శిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటిశ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,మ్యాకలనర్సయ్య,ఎట్టం వేణు, మేరాజ్,మాసుం ఖాన్,అంజయ్య,నదీం తదితరులు పాల్గొన్నారు.



## పూల మొక్కను నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**నెక్కొండ జూన్ 1(పీసీడబ్ల్యు న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తన జన్మ గడ్డ మంద కృష్ణ మాదిగ. పద్మశ్రీ అవార్డు స్వీకరించి ఢిల్లీ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ కు విచ్చేసిన శుభ సందర్భంలో నెక్కొండ మండలవాసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రైల్వే స్టేషన్ ప్రాంగణంలో నూరు వరాల పూల మొక్క ను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ ప్రతినిధి దళిత రత్న కళ్ళపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ,ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ,ఎంఎస్పి పార్టీ నర్సంపేట నాయకులు మునిగే యాకూబ్, మాదాసి బాబు, గుండేటి వీరేష్ దామెర సుధాకర్బాలు, ఉప్పుల సుమలత,పెద్దలు తదితరులు పాల్గొని మందకృష్ణ మాదిగ పద్మశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవికి ఘన స్వాగతం

**• రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా ఎన్నిక • ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఘనంగా స్వాగతించిన మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం**



**షాద్ నగర్, జూన్ 1(పీసీడబ్ల్యు న్యూస్):** రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ని శంషాబాద్ విమానాశ్రయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ తో కలిసి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహ్మద్ ఇబ్రహీం ఘనంగా స్వాగతం పలికారు. బాబర్ అలీ ఖాన్ కృష్ణారెడ్డి , చెందితిరుపతి రెడ్డి, రఘు నాయక్, జంగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆశీర్వదించిన కందిమల్ల గోపాల్ రెడ్డి



**రామన్నపేట 1(పీసీడబ్ల్యు న్యూస్):** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల మహేందర్ కుమార్తెల నూ తన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి కాంగ్రెస్ యువ నాయ కులుకందిమల్లగోపాల్‌రెడ్డిహాజరై చిన్నారులను ఆశీర్వదించినారు

## పెద్దమ్మతల్లి గుడికి విరాళం అందించిన మనసున్న మహారాజు.

**- మాజీ సొసైటీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి**

**నెక్కొండ జూన్ 1(పీసీడబ్ల్యు న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామంలో ముదిరాజుల కుల దైవంగా మొక్కే పెద్దమ్మ తల్లి గుడి కి 25000/-విరాళం ఇచ్చిన బి,ఆర్,యస్ పార్టీ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి.ఈ సందర్భంగా సూరిపల్లి ముదిరాజ్ కుల సంఘ పెద్దలు నాయకులు పిట్టల కొమ్మాలు,సింగారపు రంజిత్, చట్టబోయిన సారయ్య, గిల్లె రాజేష్,పిట్టల ప్రభు, గ్రామ ముదిరాజ్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.



# తొర్రూర్ లో 4 లక్షల 50 వేల నకిలీ విత్తనాలను పట్టుకున్న పోలీసులు

**• రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు అంటున్న జిల్లా ఎస్పీ**













**తొర్రూరు డివిజన్ ప్రతినిధి, జూన్ 1(పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నకిలీ జీలుగ( పచ్చి రొట్టె ) విత్తనాలు ఉన్నాయన్న సమాచారంతో వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు. తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఆదివారం రాత్రి జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూర్ లోని చెదల వాడ ఉపేందర్ అనే వ్యక్తి వ్యవసాయ సంస్థల నుండి అక్రమ మార్గాల ద్వారా పచ్చి రొట్టె మరియు ఎరువు విత్తనాలు సేకరించి రైతులకు సబ్సిడీ గా పంపిణీ చేయడానికి వాటిని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం అందడంతో తొర్రూరు తొర్రూరు స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తొర్రూర్ పోలీసుల బృందం చదలవాడ ఉపేందర్ ఇంటికి వెళ్లి 106 బస్తాల పట్టి రొట్టె ఎరువు విత్తనాలు (ఒక్కొక్కటి 60 కిలోల బరువు ఉంటుంది అన్నారు). మొత్తం 63 క్వింటాళ్ల విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్ విలువ ప్రకారం 4 లక్షల 50 వేలు రెండు ట్రాలీ ఆటోలలో పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ట్రాలీ ఆటోలు టీఎస్ 29 పిఏ 7225 ఆహిక లైలాండ్ డ్రైవర్ భూక్య రవి తోపాటు మరో ట్రాలీ టీఎస్ 24 2001 అశోక్ లేలాండ్ డ్రైవర్ బానోతు సురేష్. ఈ విత్తనాలను తరిగొప్పుల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం సురేష్ అనే వారి నుండి జనగాం జిల్లా బచ్చన్నపేట ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం శ్రీనివాస్ రెడ్డి వీరి నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి క్వింటాల్ కు 8000 వేలు,నరసరావుపేటలోని శేషాద్రి అనే వ్యక్తికి 12000 వేల రూపాయల చొప్పున ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు.దీనికి సంబంధించిన తొర్రూర్ పోలీస్ స్టేషన్లో వివిధ సెక్షన్ లో ఏడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు అలాగే దర్యాప్తులో పురోగతి ఉందని అన్నారు. స్వాధీనం చేసుకున్న వాటిల్లో 49 ఖాళీ సంచులు( 30 కిలోల ప్రభుత్వం జారీ చేసింది). నిందితుడు ను పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నావన్నారు. తోరూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఉపేందర్ చేసిన మంచి పనిని జిల్లా ఎస్పీ అభినందించారు. తొర్రూర్ ఎస్సై ఉపేందర్ తో పాటు సహకరించిన పోలీసు బృందానికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. జిల్లాలోని రైతులు నకిలీ విత్తనాల జోలికి వెళ్లకూడదని ఎస్పీ సూచించారు. ఎవరికైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని సమాచారం ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో కానీ రెవెన్యూ అధికారులకు లేదా ఏ ప్రభుత్వ అధికారుల కైనా తెలపాలని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది...





**ధర్మపురి,జూన్1(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మీడియా అకాడమీ వెల్ఫేర్ స్కిం కింద ఇటీవల ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయిన నేరెళ్ల గ్రామానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ బాబు కుమార్ కి మంజూరు అయినా లక్ష రూపాయల చెక్కును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులు జె. సురెందర్ కుమార్ తో కలిసి వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ,గత ముఖ్యమంత్రి కేసీఆర్ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారి పుణ్య క్షేత్రానికి వచ్చి యజ్ఞాలు హోమాలు చేసి ఆలయ అభివృద్ధికి 500 కోట్ల రూపాయలు ఇస్తాం అని చెప్పి 5 రూపాయలు కూడా ఇవ్వలేదని,ధర్మపురి నియోజకవర్గాన్ని ఏ రంగంలో అభివృద్ధి చేశారో బి.ఆర్.ఎస్ నాయకులు చెప్పాలని,మీ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క గురుకుల, కస్తూరిబా పాఠశాలలను గానీ,హాస్టల్స్ గురించి గానీ ఎప్పుడైనా పట్టించికున్నార అని,కానీ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు డైట్ చార్జీలను,కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందనీ,అదే విధంగా ధర్మపురి కి సుమారు వంద కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ను కూడా మంజూరు చేయడం జరిగిందని,ఇటీవలే తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో 2024-25 విద్య సంవత్సరానికి గాను ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎస్ సి, వర్గానికి చెందిన దాదాపు నాలుగు వందల మంది విద్యార్థులకు అవార్డులతో పాటు నగదు బహుమతి ఇవ్వడం జరిగిందనీ,గత ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ ఏ సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రిగా వ్యవహరించారో ఆ శాఖలో చాలా అవకతవకలు జరిగాయని,వాటిని కూడా ప్రజల ముందు ఉంచుతామని,రాబోయే రోజుల్లో మీడియా మిత్రులకు కూడా ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు కట్టించి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ వేడుకలు...

**• వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్. • సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానం.. శాశ్వతమైన ధర్మం... • హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి.**











**కరీంనగర్,జూన్1(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని మహిమాన్విత శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ (15 వ) వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా జరిగాయి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వార్షికోత్సవ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ భారతి స్వామి వారి కరకమలములచే ఉదయం శ్రీలక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు పంచామృతాభిషేకం చేయగా, అర్చకులు స్వస్తి పుణ్య హవచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతో భద్ర మండలం, లక్ష్మీ గణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలకు హాజరైన సమస్త భక్తులను ఉద్దేశించి జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి మాట్లాడుతూ, సనాతన ధర్మం ఒక సమగ్రమైన జీవన విధానమని, దీనిలో సత్యం, ధర్మం , సేవ, త్యాగం, ప్రేమ వంటి సద్గుణాలు ఉన్నాయని, ఈ ధర్మాన్ని ఆచరించడం ద్వారా , మనం మంచి జీవితాన్ని గడపగలుగుతామని, సమాజానికి ఉపయోగపడతామని శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి అన్నారు. సనాతన ధర్మమే శాశ్వతమైన ధర్మమన్నారు. సనాతన ధర్మాన్ని ఆచరించడం అంటే మనం ప్రతిరోజు సద్గుణాలను మన జీవితంలోకి తీసుకురావడం లాంటిదన్నారు. మనం సత్యం మాట్లాడాలి, ధర్మం పాటించాలి, సమాజానికి సేవ చేయాలి, త్యాగం చేయాలి, ప్రేమతో ఉండాలన్నారు. సనాతన ధర్మం గొప్పతనం ఏమిటంటే అది ఒక శాశ్వతమైన సత్యాన్ని ప్రతిబింబించే ధర్మమన్నారు. సనాతన ధర్మం అన్ని మతాలు, సాంప్రదాయాల కంటే గొప్పదని పేర్కొన్నారు. సనాతన ధర్మం కేవలం నమ్మకం కాదు ఒక జీవన విధానం అని తెలిపారు. నేటితరం తల్లిదండ్రులను గౌరవించాలని, దేవాలయాలను సందర్శించాలని, సన్మార్గంలో నడవాలని, ధర్మాన్ని రక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీ మేయర్ వై. సునీల్ రావు, మాజీ కార్పొరేటర్ బండ సుమ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో కలం స్నేహం ఆత్మీయ సమ్మేళన వేడుకలు

**కరీంనగర్ టౌన్, జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కలం స్నేహం కరీంనగర్ ఆధ్వర్యంలో మూడవ వార్షికోత్సవ వేడుకలు స్థానిక ఫిలిమ్ భవన్ లో ఘనంగా జరిగాయి. జాతీయ వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య నేతృత్వంలో హైదరాబాద్ వేదికగా జాతీయ స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వర స్నేహం, కథా స్నేహం, నాట్య స్నేహం, నటన స్నేహం తదితర గ్రూపులు నిర్వహిస్తున్నాము.. వృద్ధులకు సేవా కార్యక్రమాలు, సంక్రాంతి ముగ్గుల పోటీలు, సేవా కార్యక్రమాలు చేస్తున్నాం అని కరీంనగర్ కలం స్నేహం అధ్యక్షురాలు డా. మాసం సీమ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో విశిష్ట అతిథులు జయశ్రీ చొప్పరి వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని అందించడం జరిగినది. ఆడవాళ్లు అన్నింట్లో ముందుండాలని, ఆడవాళ్లు అంటే ఆదిశక్తి స్వరూపులు అని, వారికి ఒక ప్రేరణ వాక్యాలను అందించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో వారికి అమూల్యమైన వాక్కులు ఎందరికో ప్రేరణ స్ఫూర్తిని అందించాలని కోరుకోవడం జరిగినది. ముఖ్యంగా



ఆడవాళ్లు అన్ని విషయాలను ఒక వేదికగా సమకూర్చుకొని "కలం స్నేహం" అనే ఈచోటు చాలా బలమైనది అని తెలియజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షురాలు గీతా శ్రీ స్వర్గం, విశిష్ట అతిథి జయశ్రీ చొప్పరి, జగిత్యాల అధ్యక్షురాలు భాగ్య లక్ష్మి, పెద్దపల్లి అధ్యక్షురాలు అనాసి జ్యోతి, కరీంనగర్ జిల్లా





ప్రధాన కార్యదర్శి పి ప్రతిమ, జిల్లా కోశాధికారి భవాని శర్మ, కార్యనిర్వాహక సభ్యులు లక్ష్మీ రాజేందర్, సునీత ప్రయాకర్ రావ్,వనజ శర్మ, గంగిపల్లి రాజేశ్వరి , మానస,సుఖిత, స్వరస్నేహం మిత్రులు రచన, రాధ, శ్రీలత, శ్రీలక్ష్మి. దివ్య, తిరుమల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 10వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులపై చదువుల కోసం సువర్ణ అవకాశం కల్పించనున్న సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్...

**• విద్యార్థులు స్థిరపడే వరకు ఏ కోర్సు చేసిన అయ్యే ఖర్చును భరించేలా ముందుకు వచ్చిన కపిల్ విద్యా వారధి • తల్లిదండ్రులు లేని, నిరుపేద ,ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు, 470 పై మార్కులు సాధించిన వారికి 8వ తేదీన అర్హత పరీక్ష... • సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు అప్పిడి రాజారెడ్డి...**

**కరీంనగర్ టౌన్, జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** పదవ తరగతి లో ఉత్తీర్ణులైన నిరుపేద, తల్లిదండ్రులు లేని విద్యార్థులపై చదువుల కోసం ఆర్థిక సహాయం చేయడానికి సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్ణయం తీసుకుందని , అందులో భాగంగా కపిల్ విద్య వారధి పేరుతో విద్యార్థులకు ఆర్థిక చేయూతనివ్వడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ట్రస్టు ఉపాధ్యక్షులు అప్పిడి రాజిరెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు, తల్లి , తండ్రి లేని విద్యార్థులు , 470 పై మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఇందుకోసం సంస్థ ఈనెల 8 న నిర్వహించనున్న అర్హత పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన పదిమంది విద్యార్థినీ, విద్యార్థులను చేయడం జరుగుతుందని, ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేయడంజరుగుతుందని తెలిపారు. సంక్షేమ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ను కరీంనగర్లో 1990 లో స్థాపించబడిందని,




ట్రస్టు ఆధ్వర్యంలో సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్, కపిల్ బాల కుటీర్, సంక్షేమ స్కాలర్ స్కీం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులు విద్యను కొనసాగించే ఆశయాన్ని గౌరవించి వారికి అవసరమైన మద్దతు అందించడం కోసం తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ట్రస్ట్ సువర్ణ అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు www. Kapil Vidya varadhi.org వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో జూన్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని , జూన్ 8న కరీంనగర్ లో అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు.

# 'కూల్‌గా' గడిచిన వేసవి

**• రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదు**

**• రాష్ట్రంలో కొనసాగుతున్న వర్షాలు**

**హైదరాబాద్,జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** భానుడి ప్రతాపంతో వేడిగా ఉండాల్సిన వేసవి ఈ సంవత్సరం కూల్‌గా గడిచిపోయింది. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయినప్పటికి వాతావరణంలో జరిగిన మార్పులతో అకాల వర్షాలు, ముందస్తు రుతుపవనాలతో ప్రజలు వేసి కాలాన్ని చల్లగా ఆస్వాదించారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాల్లో ఈసారి ఉష్ణోగ్రతల ప్రభావం ఎక్కువ రోజులు కనిపించలేదు. మార్చి నెలలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థితిలోనే నమోదు కాగా తరువాత అడపాదపడపా కురిసిన వర్షాలతో ఎక్కువ రోజులు వాతావరణం చల్లగానే ఉంది. మరోవైపు వేసవి సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురిశాయి. గతేడాది వేసవి సీజన్‌లో సాధారణం కంటే 160 శాతం అధిక వర్షాలు కురవగా ఈ సీజన్‌లో అంతకు రెట్టింపు వర్షాలు కురిశాయి. కొనసాగుతున్న వర్షాలు రాష్ట్రంలో వర్షాలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు రాష్ట్రంలో పలు జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాబోయే మూడు రోజులు పాటు రాష్ట్రంలో అన్ని జిల్లాలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులుతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని, వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. సాధారణం కంటే అధికంగా రాష్ట్ర వ్యాప్తంగా వేసవి సీజన్‌లో నెలవారీగా కురవాల్సిన సాధారణ వర్షాపాతం కంటే ఎక్కువ మోతాదులోనే వర్షాలు నమోదయ్యాయి. సాధారణంగా మార్చి నెల నుంచి మే నెలాఖరు వరకు వేసవి సీజన్‌గా పరిగణిస్తారు. ఈ మూడు నెలల కాలంలో రాష్ట్రంలో సగటున 55.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంటుంది. అయితే గత నాలుగేళ్లుగా వర్షపాతం గణాంకాలు పరిశీలిస్తే సాధారణం, అంతకు మించి వర్షాలు నమోదవుతు



న్నాయి. 2022 వేసవి సీజన్‌లో సగటున 42.2 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదు కాగా 2024 వేసవిలో 80.5 మిల్లీమీటర్ల వర్షం నమోదయింది. గతేడాది నైరుతి సీజన్‌లో వర్షపాతం గణాంకాలు ఆశాజనకంగా లేవు. సాధారణ వర్షపాతం నమోదయినప్పటికీ పలు మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కనిపించాయి. ప్రస్తుత సీజన్‌లో వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ సారి వేసవి సీజన్ లో రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించడంతో వాతావరణం చల్లబడింది. మార్చిలో తక్కువగా... మేలో అత్యధికంగా ఈ ఏడాది మార్చి నెలలో సాధారణం కంటే కాస్త తక్కువ వర్షపాతం నమోదయినప్పటికీ ఏప్రిల్ నెలలో మాత్రం సాధారణం కంటే 80 శాతం అధిక వర్షపాతం నమోదయింది. అదేవిధంగా మే నెలలో 376 శాతం అధికంగా వర్షాలు కురిసినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెప్తున్నాయి. మే నెలలో బంగాళాఖాతంలో అల్పపీడనం, వాయుగుండం ప్రభావంతో భారీగా నమోదయ్యాయి. మరోవైపు ముందస్తుగా రుతుపవనాలు రాకతోనూ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వర్షాలు మోస్తరు నుంచి భారీగా కురవడంతో వర్షపాతం గణాంకాలు ఒక్కసారిగా పెరిగాయి.





## బొడ్రాయి పండుగ వార్షికోత్సవంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు

**రామన్నపేటజూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ వార్షికోత్సవంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు టిఆర్ఎస్ గ్రామ కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట 01(పిసిడబ్ల్యూ న్యూస్):** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ శాఖలో పదవి విరమణ పొందిన మోలుగురి బందయ్య



**యాదాద్రి జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు పట్టణ కేంద్రానికి చెందిన మోలుగురి బందయ్య గౌడ్ అలియాస్ నరసయ్య గౌడ్ విద్యుత్ శాఖలో 23 ఏళ్లపాటు వివిధ హోదాలలో సేవలు అందించి ఆదివారం రోజు పదవి విరమణ పొందిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు తొర్ర విష్ణు నేత,నర్సయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దోతీ ఫంక్షన్ బోడ్రాయి పండుగ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**యాదాద్రి జూన్ 01(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజున ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన కోటగిరి సత్యం గౌడ్ కుమారుల దోతీ ఫంక్షన్లో పాల్గొని పిల్లలను ఆశీర్వదించిన అనంతరం బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామంలో బొడ్రాయి పండుగ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వీరివెంటా మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# కోలీవుడ్ హీరోతో పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన నిధి

సౌత్ స్టార్ హీరోల్లో ఒకడిగా శింబు గత కొన్ని దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నాడు. పలు బ్లాక్ బస్టర్ సినిమాలతో ఆడియన్స్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శింబు ఆల్రెడీ 47 సినిమాలు చేశాడు. మరో మూడు సినిమాలు త్వరలోనే ఆడియిన్స్ ముందుకు రానున్నాయి. ప్రస్తుతం కమల్ హాసన్ తో కలిసి మణిరత్నం దర్శకత్వంలో థగ్ లైఫ్ సినిమా చేశాడు. జూన్ 5న థగ్ లైఫ్ ప్రేక్షకుల ముందుకు రానుంది. థగ్ లైఫ్ లో శింబు చాలా కీలక పాత్రలో నటించినట్టు ఆల్రెడీ రిలీజైన ట్రైలర్ చూస్తుంటే తెలుస్తోంది. యాక్టర్ గా శింబు ఎంత మంచి పెర్ఫార్మర్ అనేది ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. అయినప్పటికీ శింబు సినిమాల్లో తన యాక్టింగ్ కంటే తన పర్సనల్ లైఫ్ లో వచ్చే రూమర్ల వల్లే ఎక్కువగా వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. గత కొన్నాళ్లుగా టాలీవుడ్ హీరోయిన్ తో శింబు రిలేషన్‌లో ఉన్నాడని, త్వరలోనే వారిద్దరూ పెళ్లి చేసుకోనున్నారనే వార్త వినిపిస్తుంది. ఆ టాలీవుడ్ హీరోయిన్ మరెవరో కాదు, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్. గతంలో శింబు తో కలిసి నిధి ఈశ్వరన్ అనే సినిమా చేసింది. ఆ సినిమా షూటింగ్ టైమ్ లోనే వీరిద్దరి మధ్యా ఏర్పడిన స్నేహం ప్రేమగా మారిందని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఈ వార్తలపై తాజాగా హరిహర వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొన్న నిధి అగర్వాల్ స్పందించి వివరణ ఇచ్చింది. సినిమాల్లో నటించే హీరోయిన్ల గురించి చాలా పుకార్లొస్తాయని, మరీ ముఖ్యంగా వారి పర్సనల్ లైఫ్ గురించి అందరూ ఎక్కువగా ఫోకస్ చేస్తారని, ఏది అనిపిస్తే దాన్ని బయటకు అనేస్తారని, ఇదంతా చాలా కామన్ అని, ఎందుకంటే జనాలు నిజాల కంటే రూమర్లపైనే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారని, అందుకే తాను వాటిని పెద్దగా పట్టించుకోనని, తన గురించి ఎప్పుడూ ఏదో రూమర్ వినిపిస్తూనే ఉంటుందని నిధి తెలిపింది. నిధి మాటలతో తన పెళ్లిపై అందరికీ ఓ క్లారిటీ ఇచ్చేసింది. ప్రస్తుతం నిధి అగర్వాల్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న నిధి, వీరమల్లు పై ఎన్నో ఆశలు పెట్టుకుంది.





# కొడుకు కోసం తిరిగి కలిసిన ఐశ్వర్య- ధనుష్

సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య.. తన భర్త, ప్రముఖ కోలీవుడ్ హీరో ధనుష్ నుంచి విడిపోయిన సంగతి తెలిసిందే. తన కుమార్తె- అల్లుడు బ్రేకప్‌ని 74 ఏళ్ల రజనీకాంత్ జీర్ణించుకోలేకపోయారు. వారిద్దరినీ కలిపేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. కానీ చివరకు ఈ జంట విడిపోయి ఎవరి దారిలో వారు ఉన్నారు. అయితే విడిపోయినా కానీ, తమ పిల్లలకు సహ తల్లిదండ్రులుగా కొనసాగుతున్నారు. ఇప్పుడు గ్రాడ్యుయేట్ అయిన తమ కుమారుడి అఛీవ్ మెంట్ ని సెలబ్రేట్ చేసేందుకు ఐశ్వర్య-ధనుష్ తిరిగి కలిసారు. ఇదిగో ఇక్కడ కుమారుడిని ఎంతో ఆప్యాయంగా కౌగిలించుకుని ఆనందంలో ఉన్న ఈ జంట ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ అరుదైన దృశ్యం హృదయాన్ని టచ్ చేస్తోంది. 18 ఏళ్లు నిండిన తనయుడు చెన్నైలోని అమెరికన్ ఇంటర్నేషనల్ స్కూల్ నుండి పట్టభద్రుడయ్యాడు. ఈ ఆనంద క్షణాన్ని ఐశ్వర్య, ధనుష్ ఎప్పటికీ జీవితంలో మర్చిపోలేరు. ధనుష్ ఇన్‌స్టాలో ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. భార్యాభర్తలు విడిపోయినా, ఇలా కొడుకు కోసం కలిసి రావడం వీక్షకులను ఎమోషన్ కి గురి చేస్తోంది. ధనుష్ నటనా కెరీర్ విషయానికి వస్తే, అతడు తదుపరి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన %-%కుబేర%-%లో కనిపించనున్నారు. అక్కినేని నాగార్జున ఈ చిత్రంలో ఓ కీలక పాత్రను పోషించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. తదుపరి ధనుష్ కి భారీ లైనప్ ఉంది. ఇక ఇటీవల ఐశ్వర్య ధనుష్ దర్శకురాలిగా ప్రయత్నించినా విఫలమైంది. తన కొత్త సినిమా గురించిన అప్ డేట్ రావాల్సి ఉంది.

# కంచె బ్యూటీ ప్రగ్య స్టన్నింగ్ లుక్



టాలీవుడ్, బాలీవుడ్ లో కథానాయికగా ఉనికిని చాటుకునేందుకు చాలా కాలంగా ప్రయత్నిస్తోంది ప్రగ్య జైశ్వాల్. నేటితరం (జెన్ జెడ్) కథానాయికల నుంచి పోటీని ఎదుర్కొనేందుకు ఈ భామ నిరంతర సాధన, హార్డ్ వర్క్ ఆసక్తిని కలిగిస్తున్నాయి. జిమ్ లో పర్ఫెక్ట్ గా కసరత్తులు చేస్తూ, యోగా సాధన చేస్తూ పరిశ్రమలో ఫిట్టెస్ట్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాల్లో తన ఫాలోవర్స్ కి అలుపన్నదే లేకుండా ఫోటో ట్రీట్ ఇస్తూనే ఉంది.తాజాగా ప్రగ్య షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు పెంచుతోంది. ప్రగ్య అందమైన మినీ ఫ్రాక్ లో థై అందాలను ప్రదర్శిస్తూ, రిసార్ట్ పార్టీలో చిల్ చేస్తూ కనిపించింది. బ్లాక్ కలర్ ఫ్రాక్ టాప్ లెస్ అందాలను ఆవిష్కరించడమే గాక, బాటమ్ లో థై సొగసుల్ని ఆవిష్కరిస్తోంది. కొందరు స్నేహితులతో కలిసి ఈ ట్రిప్ ని చాలా ప్రత్యేకంగా మార్చుకుంది ఈ ముంబై బ్యూటీ.ప్రగ్య ధైర్యంగా, అధునాతనంగా, వంద శాతం ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. ఈ బ్యూటీ పర్సనల్ ఫ్యామిలీ పార్టీలోను స్పెషల్ లుక్ తో కనిపించింది. ప్రస్తుతం అఖండ 2, టైసన్ నాయుడు చిత్రీకరణలో ప్రగ్య బిజీగా ఉంది. ఈ రెండు ప్రాజెక్టులతో తిరిగి టాలీవుడ్ లో బిగ్ కంబ్యాక్ కోసం ప్రయత్నిస్తోంది. ఆట ఇంకా అయిపోలేదు.. ఇప్పుడే మొదలైందని ప్రగ్య నిరూపిస్తుందేమో చూడాలి.

# సూపర్‌స్టార్ కృష్ణకు నివాళులు అర్పించిన 'జటాధర' టీమ్

లెజెండరీ సూపర్‌స్టార్ కృష్ణ జయంతి (మే 31) సందర్భంగా 'జటాధర' చిత్ర యూనిట్ ఈ ఐకానిక్ నటుడికి నివాళులు అర్పించింది. తెలుగు సినీ ప్రపంచంలో శాశ్వత ప్రభావం చూపించిన శక్తిగా కృష్ణను 'జటాధర' చిత్రయూనిట్ స్మరించుకుంది. 'హ్యాపీ బర్త్‌డే టు ది కింగ్ ఆఫ్ చర్మిష్మా' అంటూ శ్లాఘించింది. ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న 'జటాధర' సినిమా షెడ్యూల్ చిత్రీకరణను పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను ప్రారంభించింది. పాన్ ఇండియా మూవీగా సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'ను తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్నారు. సోనాక్షి సిన్హా, సుధీర్ బాబు, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్రకృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తున్నారు. అక్షయ్ క్రేజీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా, దివ్యావిజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భవానీ గోస్వామి సూపర్‌వైజింగ్ ప్రొడ్యూసర్‌గా జటాధర సినిమా తెరకెక్కుతోంది.




# శ్రీలీల పెళ్లి పుకార్లకు తెర..



యువ నటి శ్రీలీల త్వరలోనే పెళ్లి చేసుకోబోతోందంటూ కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. శుక్రవారం ఆమె పంచుకున్న కొన్ని ఫోటోలు ఈ ఊహాగానాలకు మరింత ఆజ్యం పోశాయి. అవన్నీ నిశ్చితార్థ వేడుక ఫోటోలంటూ జరుగుతున్న ప్రచారంపై శ్రీలీల తాజాగా స్పష్టతనిచ్చింది. అవి తన ప్రీ-బర్త్‌డే వేడుకలకు సంబంధించిన చిత్రాలని వెల్లడించింది.

దక్షిణాది సినిమాలతో పాటు బాలీవుడ్‌లోనూ అవకాశాలు అందుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్న శ్రీలీల సోషల్ మీడియాలో ఎంతో చురుగ్గా ఉంటుంది. శుక్రవారం సాయంత్రం ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోల్లో కుటుంబ సభ్యులు ఆమెకు నలుగు పెడుతూ కనిపించారు. దీనికితోడు ఆ ఫోటోలకు 'బిగ్ డే', 'కమింగ్ సూన్' వంటి క్యాప్షన్లు జోడించడంతో శ్రీలీలకు నిశ్చితార్థం జరిగిపోయిందని నెటిజన్లు భావించారు. పెళ్లి వార్తలు నిజమేనని పలువురు కామెంట్లు కూడా పెట్టారు.ఈ ప్రచారం ఊపందుకోవడంతో శ్రీలీల దీనిపై స్పందించింది. తన ఇంట్లో జరిగిన వేడుక గురించి వివరిస్తూ, "నా ప్రీ బర్త్‌డే వేడుకలను ఇంట్లోనే మేము ఈ విధంగా సెలబ్రేట్ చేసుకున్నాం. దీనికి సంబంధించిన ప్లానింగ్ అంతా మా అమ్మ చూసుకున్నారు" అని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలిపింది. దీంతో ఆమె పెళ్లి వార్తలకు ప్రస్తుతానికి తెరపడినట్లయింది.



ప్రీ-బర్త్‌డే వేడుకల్లో శ్రీలీల సంప్రదాయబద్ధంగా చీరకట్టులో మెరిసింది. ఈ కార్యక్రమానికి నటుడు రానా దగ్గుబాటి సతీమణి మిహిక బజాజ్ కూడా హాజరై సందడి చేశారు. కాగా, శ్రీలీల జూన్ 14న తన 24వ పుట్టినరోజును జరుపుకోనుంది. ఈ పుట్టిన రోజుకు ముందు ప్రీ బర్త్ డే వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శ్రీలీల పలు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది.

# మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

యంగ్ హీరో నరేష్ అగస్త్యఅప్ కమింగ్ మూవీ మేఘాలు చెప్పిన ప్రేమ కథతో అందరినీ ఆకర్షించడానికి సిద్ధంగా ఉన్నా డు. ఈ చిత్రం సునేత్ర ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మిస్తున్నారు. విపిన్ దర్శకత్వం వహించిన కంటెంట్-రిచ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా ఇది. మేకర్స్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో డైరెక్టర్ విపిన్ మాట్లాడుతూ "ఇది చాలా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. చూసినప్పుడు మంచి ఫీలింగ్ వస్తుంది"అని అన్నారు. నిర్మాత ఉమాదేవి మాట్లాడుతూ "కోయంబత్తూర్‌లో ఒక హిల్ స్టేషన్‌లో ఈ సినిమాని చిత్రీకరించడం జరిగింది. ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ జస్టిన్ ప్రభాకర్, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

